# Workshop on Logistics & Supply Chain Management

**తేది: 14.09.2017**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ద్రావిడ విశ్వవిద్యాలయం సంయుక్తంగా గురువారం లాజిస్టిక్స్ అండ్ సప్లై ఛైర్ మేనేజిమెంట్ వర్క్‌షాప్‌ను ఎంబీఏ సెమినార్ హాలు నందు నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా ద్రావిడ వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... లాజిస్టిక్స్ అండ్ సప్లై ఛైర్ మేనేజిమెంట్ యొక్క ప్రాముఖ్యతను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ యొక్క కార్యక్రమాల గురించి మరియు విశ్వవిద్యాలయంలోని ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్ గురించి ప్రస్తావించారు. కామర్స్ అండ్ మేనేజిమెంట్ డీన్ ఆచార్య జి.ఎల్.నారాయణప్ప మాట్లాడుతూ... ఏపిఎస్ఎస్‌డిసి గురించి విద్యార్థులకు వివరించారు. ఏపిఎస్ఎస్‌డిసి కన్సల్‌టెంట్ దేవాషిష్ ముఖర్జీ గారు లాజిస్టిక్ అండ్ సప్లై ఛైర్ మేనేజిమెంట్ యొక్క ప్రాముఖ్యతను గురించి మరియు వాటి ద్వారా లభించే ఉద్యోగ అవకాశాల గురించి ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎస్‌డిసి ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్.లోకనాథం మాట్లాడుతూ... ఈ వర్క్‌షాప్ యొక్క ప్రయోజనాల గురించి చెప్తూ, విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరిన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఏపిఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్లు మేఘనాథ్, అమరేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




Welcome to
Andhra Pradesh State
Skill
Skill






Welcome to
Skill
Development
Skill



